నేడు కలెక్టరేట్‌లో పూలే జయంతి

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 10 : మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు శుక్రవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు బీసీ అభివృద్ధిశాఖ అధికారి బీ రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా హాజరవుతారని పేర్కొన్నారు. జిల్లాలోని బీసీ కులాలకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

నేడు బహుజన కవి సమ్మేళనం

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 10 : జ్యోతిభా పూలే, అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ జయంతి మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ, సాదిక్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 'బహుజన కవి సమ్మేళనం' నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు, దళిత రత్న కన్నారపు శివశంకర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో వెనకాల ఓల్డ్ స్కాలర్స్ గ్రామర్ స్కూల్‌లో జనగామ రచయితల సంఘం, కవులు-కళాకారుల ఐక్య వేదిక, కవి హృదయం సాహిత్య వేదిక, శ్రీశ్రీ కళావేదిక సమన్వయంతో జరిగే ఈ కవి సమ్మేళనంలో 30 మందికి పైగా కవులు, కవయిత్రులు పాల్గొంటారని పేర్కొన్నారు. జిల్లాలోని సాహిత్య ప్రియులు విజయవంతం చేయాలని కోరారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శిగా సుమ

దేవరుప్పుల, ఏప్రిల్ 10 : ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శిగా మండలంలోని రామరాజుపల్లికి చెందిన దాసగోని సుమ ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం జరిగిన జిల్లా నాలుగో మహాసభలో ఆమెను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సుమ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

తహసీల్దార్లుగా బాధ్యతల స్వీకరణ

దేవరుప్పుల/తరిగొప్పుల/పాలకుర్తి, ఏప్రిల్ 10: దేవరుప్పుల తహసీల్దార్‌గా అడెపు ఆండాళు, తరిగొప్పుల తహసీల్దార్‌గా మహిపాల్‌రెడ్డి, పాలకుర్తి తహసీల్దార్‌గా నాగేశ్వరాచారి గురువారం బాధ్యతలు చేపట్టారు. జనగామ ఆర్డీవో కార్యాలయంలో డీఏవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆండాళు దేవరుప్పులకు బదిలీపై రాగా ఇక్కడ పనిచేసిన మహిపాల్‌రెడ్డి తరిగొప్పుల తహసీల్దార్‌గా బదిలీపై వెళ్లారు. కాగా, తరిగొప్పులలో తహసీల్దార్‌గా పనిచేసిన నాగేశ్వరాచారి పాలకుర్తికి బదిలీ అయ్యారు. పాలకుర్తిలో పనిచేసిన పీ శ్రీనివాస్ జనగామ ఆర్డీవో కార్యాలయంలో డీఏవోగా బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆయా కార్యాలయాల్లో బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్లకు రెవెన్యూ సిబ్బంది స్వాగతం పలికి, పుష్పగుచ్ఛాలు అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★Jangaon DTCP Open Plots Reasonable Price, Clear Title, Prime Location by: SSVPD'S. 7382126789.
NT-329249

PLOT FOR SALE

★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777135 MULUGU
9182777135 MAHABUBABAD
9182777557 JANGAON
9182777565

ప్రతి గ్రామానికి గోదావరి జలాలు అందిస్తాం

- భవిష్యత్‌లో రెండు పంటలకు నీరు అందించే బాధ్యత నాదే
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

తరిగొప్పుల : అబ్దుల్‌నాగారంలో ధాన్యం కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ రూరల్/బచ్చన్నపేట/తరిగొప్పుల/నర్మెట, ఏప్రిల్ 10 : భవిష్యత్‌లో నియోజక వర్గంలోని ప్రతి గ్రామానికి గోదావరి జలాలు అందించేందుకు కృషి చేస్తానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. గురువారం జనగామ మండలంలోని పెంబర్తి, పెద్దపహాడ్, గానుగుపహాడ్, వెంకిర్యాల, అడవికేశ్వాపూర్, ఎర్రగొల్లపహాడ్, బచ్చన్నపేట మండలంలోని కేశిరెడ్డిపల్లి, కొడవటూరు, తరిగొప్పుల మండలంలోని అబ్దుల్‌నాగారం, అక్కరాజుపల్లి, పోతారం, నర్మెట మండలంలోని మల్కపేట, మచ్చుపహాడ్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి సాగునీటిపై అవగాహనా రాహిత్యం, పట్టింపులేని అధికారుల వల్ల నీరున్నా యాసంగి పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వానాకాలం చెరువులు నింపకపోవడం, యాసంగిలో దేవాదుల మోటార్లు నడపకపోవడం వల్ల రిజర్వాయర్లు ఎండడంతో ఈ దుస్థితి వచ్చిందన్నారు. కేసీఆర్ హయాంలోనే దేవాదులలో మూడు ఫేజ్‌ల మోటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వాటిని వినియోగించి రానున్న రోజుల్లో రైతులకు రెండు పంటలకు గోదావరి జలాలు పూర్తిగా అందిస్తామన్నారు. లేకుంటే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు ముందుంటానని హామీ ఇచ్చారు. సన్నవడ్లతో పాటు దొడ్డు వడ్లకు రైతులకు బోనస్ అందించాలని డిమాండ్ చేశారు. మిల్లర్లు వడ్లను కోత విధిస్తే వెంటనే సమాచారం అందించాలని సూచించారు. కాగా, అడవికేశ్వాపూర్ గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామ మహిళా సంఘం సభ్యులు తమ గ్రామంలో మహిళా సంఘం భవనం లేదని వెంటనే మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. జనగామ మండలంలో జరిగిన కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, మాజీ ఎంపీపీ మేకల కలింగరాజు, పీఏసీఎస్ చైర్మన్లు చిర్ర శ్రీనివాస్‌రెడ్డి, నిమ్మతి మహేందర్‌రెడ్డి, సీఈవోలు రామ్మోహన్, భాస్కర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్లు గాడిపల్లి ప్రేమలతారెడ్డి, బాల్దె సిద్దిలింగం, రైతు బంధు సమితి మాజీ కోఆర్డినేటర్ బురెడ్డి ప్రమోద్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బైరగోని యాదగిరి గౌడ్, కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్, మైనార్టీ అధ్యక్షుడు ఎండీ పాషా, మహిళా అధ్యక్షురాలు రేఖ, నాయకులు లింగాల నర్సిరెడ్డి, వజ్జ పరశురాములు యాదవ్, సంపత్ యాదవ్, దయాకర్, స్వామి నాయక్, మల్లారెడ్డి పాల్గొన్నారు. బచ్చన్నపేట మండలంలో చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకటాచారి, బచ్చన్నపేట పీఏసీఎస్ చైర్మన్ పూర్ణ చందర్, ఐకేపీ ఉద్యోగులు శ్రీదుర్గ, ప్రియాంక, వాణి, శోభ, మహేశ్వరి, మమత, కవిత, నిర్మల పాల్గొన్నారు. తరిగొప్పుల మండలంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, తెలంగాణ సీడ్స్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు పాండ్యాల రమేశ్, సుంకరి రాజయ్య, నాయకులు జొన్నగోని సుదర్శన్ గౌడ్, ముద్దసాని వెంకట్‌రెడ్డి, భూక్యా జూంలాల్ నాయక్, వంగ రామరాజు, ఏడెల్లి శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు. నర్మెట మండలంలో జరిగిన కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ చైర్పర్సన్ నల్లనాగుల శ్వేత, మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, మాజీ జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు రామిని శివరాజ్, బీ రజిత, బీఆర్ఎస్ నర్మెట, తరిగొప్పుల మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గద్దల నర్సింగారావు, నాయకులు ఎండీ గౌస్, నీరేటి సుధాకర్, కిషన్, రమేశ్, రాజు, మల్లేశం పాల్గొన్నారు.

ఎమ్మెల్యే లేకుండానే కొనుగోలు కేంద్రం ప్రారంభం

నర్మెట, ఏప్రిల్ 10 : మండలంలోని హన్మంతాపూర్, వెల్దండ, బొమ్మకూర్, అమ్మపురం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను చేర్యాల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్వేత గురువారం ప్రారంభించారు. అయితే, హన్మంతాపూర్ ఐకేపీ కొనుగోలు కేంద్రం ప్రారంభానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అధికారులు ప్రొటోకాల్‌లో భాగంగా ఆహ్వానించారు. కాగా, ముందుగా చేరుకున్న కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ చైర్‌పర్సన్ గ్రామస్తులు ఎవరూ లేకుండానే కేవలం కాంగ్రెస్ మండల నాయకులతో కలిసి ఎమ్మెల్యే రాకముందే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దీంతో అదే సమయానికి అక్కడికి చేరుకున్న మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గుడికందుల నరహరి కాంగ్రెస్ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వస్తున్నట్లు సమాచారం ఇచ్చినా ఎలా ప్రారంభిస్తారని నిలదీశారు. గ్రామస్తులు, రైతులు ఎవరూ లేకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం అధికార దుర్వినియోగమేనని వారు ఆరోపించారు.

కాంగ్రెస్ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మాజీ ఎంపీపీ గోవర్ధన్, బీఆర్ఎస్ నాయకులు

ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

స్టేషన్ ఘన్‌పూర్, ఎప్రిల్ 10 : రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం మండలం తానేదార్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా అందిస్తూ, సన్న వడ్లకు మార్కెట్ ధరతో పాటు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తానేదార్‌పల్లిలో మొదటి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే, డివిజన్ కేంద్రంలోని రైతు వేదికలో మండలానికి చెందిన 77 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, పలువురు బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే, కలెక్టర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఆర్డీవో వసంత, ఆర్డీవో డీఎస్ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయశ్రీ, ఎంపీవో నర్సింగారావు, ఏవో చంద్రన్‌కుమార్, మార్కెట్ చైర్‌పర్సన్ జూలుకుంట్ల లావణ్యా శిరీష్ రెడ్డి, ఏపీఎం కడారి కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, ఈజీఎస్ ఏపీవో ప్రేమయ్య, ఆర్ఐలు సతీష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కురుమలు ఐక్యతకు నిదర్శనం..

లింగాలఘనపురం : కురమ కులస్తులు ఐక్యతకు నిదర్శనమని స్టేషన్‌ఘన్‌పూర్, ఆలేరు ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, బీర్ల ఐలయ్య అన్నారు. నెల్లుట్లలో నిర్మిస్తున్న శ్రీబీరప్ప కామరతి, మహంకాళీ ఆయాల నిర్మాణాలకు జరిగిన భూమి పూజ కార్యక్రమాల్లో వారు వేర్వేరుగా పాల్గొని మాట్లాడారు. బీరప్ప గుడి సమీపంలో కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు కడియం ప్రకటించారు. కార్యక్రమాల్లో ఏఎంసీ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, కురుమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సేవెల్లి సంపత్, మాజీ వైస్ ఎంపీపీ చౌదరపెల్లి శేఖర్, నాయకులు బుషిగంపల ఉపేందర్, ఆంజనేయులు, మోహన్,విజయభాస్కర్ పాల్గొన్నారు.

ఆగాపేటలో రేషన్‌షాపును తనిఖీ చేస్తున్న తహసీల్దార్

రేషన్ షాపులో తనిఖీ

నర్మెట, ఏప్రిల్ 10 : మండలంలోని ఆగాపేట రేషన్ షాపును తహసీల్దార్ కేవీ రామానుజాచారి గురువారం తనిఖీ చేశారు. 'నమస్తే తెలంగాణ' పత్రికలో ప్రచురితమైన 'రేషన్ బియ్యం పంపిణీలో మోసాలు' కథనంపై ఆయన విచారణ చేపట్టారు. లబ్ధిదారులకు బియ్యం సరిగా తూకం వేస్తున్నారా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. పలువురు లబ్ధిదారులతో తహసీల్దార్, ఆర్ఐ సాయిబాబా మాట్లాడారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతి రేషన్ దుకాణంలో స్టాక్ వివరాలు, బోర్డులు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. తూకాల్లో మోసం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విచారణ చేపట్టి పూర్తి నివేదికను కలెక్టర్‌కు అందిస్తామని తెలిపారు

మధుసూదన్ కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

బాధిత కుటుంబానికి మిత్రుల చేయూత

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 10 : మండలంలోని రాఘవాపూర్ గ్రామానికి చెందిన కందుల మధుసూదన్ మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా అతడి 2001 టెన్త్ బ్యాచ్‌కు చెందిన తోటి మిత్రులు బాధిత కుటుంబాన్ని గురువారం పరామర్శించి, రూ.45వేలు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే, యువసేన యూత్ సభ్యులు క్వింటా బియ్యం అందించి, బాధితులకు అండగా నిలిచారు. కార్యక్రమంలో మాధారపు సందీప్, జక్కుల రాజేశ్, బొడ్డు కృష్ణం రాజు, వీ రాజు, శిబిరాల వెంకటేశ్, జోగు రాజు, యువసేన సభ్యులు కందుల అశోక్, మేకల రాజేందర్, అనిల్, నరేందర్, రాజు, సంపత్, అజయ్ రవి, నరేశ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

గాలివాన బీభత్సం

- ఉరుములు, మెరుపులతో ఈదురుగాలులు
- వ్యవసాయ మార్కెట్‌లో తడిసిన ధాన్యం
- నేలరాలిన మామిడికాయలు, వరిధాన్యం
- పిడుగుపాటుకు పశువుల మృతి

జనగామ వ్యవసాయ మార్కెట్‌లో తడిసిన మక్కలు



దేవరుప్పుల : చినమడూరులో గాలిదుమారానికి వంగిన తాటిచెట్లు

రఘునాథపల్లి/లింగాలఘనపురం/దేవరుప్పుల/బచ్చన్నపేట : జనగామ జిల్లాలో గురువారం ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. వ్యవసాయ మార్కెట్‌లో రైతులు ముందు జాగ్రత్తగా ధాన్యం రాశులపై టార్పాలిన్లు కప్పుకోగా, మిగిలిన కొందరు రైతులకు చెందిన ధాన్యం స్వల్పంగా తడిసింది. ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరైన జనానికి వాతావరణం ఒక్కసారిగా చల్లబడడంతో కొంత ఉపశమనం పొందారు. అయితే, భారీ గాలులు, ఉరుములతో వర్షం పడగా చేతికొచ్చిన వరిపంట, మామిడి తోటలకు నష్టం వాటిల్లింది. రఘునాథపల్లి మండలం కోమళ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని చింతలగూడెం, ఇబ్రహీంపూర్, పత్తేషాపురంలో తదితర గ్రామాల్లో స్వల్పంగా వడగండ్ల పడ్డాయి. పలు ప్రాంతాల్లో కోతకు వచ్చిన వరి పంట నేలకొరిగింది. లింగాలఘనపురంలో ఈదురుగాలులు, వడగండ్ల వాన బీభత్సం సృష్టించాయి. కోతకొచ్చిన వరి చేన్లలో గింజలు రాలాయి. మండల పరిధిలోని ఆరు సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఐదు గంటల అనంతరం నాలుగు సబ్‌స్టేషన్లలో విద్యుత్‌ను పునరుద్ధరించారు. లింగాలఘనపురం-నెల్లుట్ల, కొత్తపల్లి పీఆర్ రోడ్డుపై చెట్లు కూలడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దేవరుప్పుల మండలంలోని రామరాజుపల్లిలో పిడుగుపాటుకు బోయిని సాలయ్యకు చెందిన పాడిగేదె మృతిచెందింది. అలాగే, చినమడూరులో వరి చేన్లకు నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు. కోలుకొండలో గాలి దుమారానికి మక్క పంటకు నష్టం జరిగినట్టు మాజీ సర్పంచ్ కూర్నాల రవి తెలిపారు.

బచ్చన్నపేట మండలంలోని కట్కూరు గ్రామంలో బుధవారం రాత్రి పిడుగులు పడ్డాయి. దీంతో గ్రామానికి చెందిన ఎల్లయ్యకు చెందిన రెండు కాడెద్దులు, ఒక పాడి గేదె మృతిచెందాయి. దీంతో బాధిత రైతు ఎల్లయ్యను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పరామర్శించారు. తహసీల్దార్‌తో మాట్లాడి రైతులకు పరిహారం ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

బస్సు, బొలేరో వాహనం ఢీ

ఒకరి తీవ్రగాయాలు

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 10 : ఆర్టీసీ బస్సును బొలేరో వాహనం ఢీకొన్న ఘటనలో ఒకరి తీవ్ర గాయాలయ్యాయి. గురువారం స్టేషన్ ఘన్‌పూర్ జాతీయ రహదారి పల్లగుట్ట క్రాస్ రోడ్ వద్ద హనుమకొండ వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సును చిల్పూర్ గ్రామానికి చెందిన అబ్బరబోయిన సంపత్ తన బొలేరో వాహనం వస్తూ వెనుక నుంచి ఢీకొట్టాడు. దీంతో సంపత్‌కు తీవ్ర గాయాలు కాగా, స్థానికులు 108కు సమాచారం అందించారు. ఈఎంటీ హరికృష్ణ, పైలట్ మహేశ్ ప్రథమ చికిత్స అందించి వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి నిలకడగా ఉందని హరికృష్ణ తెలిపారు.

గర్భిణులు, తల్లులకు అవగాహన

నర్మెట, ఏప్రిల్ 10 : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పోషణ పక్వాడోత్సవాల సందర్భంగా తల్లులు, గర్భిణులకు పరిశుభ్రత, పోషకాహారంపై గురువారం అవగాహన కల్పించారు. పుట్టగానే పిల్లలకు తల్లి పాలు అందించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు దన్నారపు శోభ, సృజన, స్వరూపారాణి, విజయలక్ష్మి, సీఏలు రజిత, మహిళా సంఘం సభ్యులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల ప్రారంభం

దేవరుప్పుల, ఏప్రిల్ 10: మండలంలో పీఏసీఎస్ ఏర్పాటు చేసిన నాలుగు కొనుగోలు కేంద్రాలను వైర్మన్ లింగాల రమేశ్‌రెడ్డి, జిల్లా సహకార అధికారి రాజేందర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. దేవరుప్పుల, సింగరాజుపల్లి, పెదతండ, చౌడూరు గ్రామాల్లో ఈ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు యాసంగి పంటను కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు పెద్ది కృష్ణమూర్తి, ఇనుముల సత్తయ్య, గుగులోత్ పద్మ, సీఈవో కృష్ణమూర్తి, సిబ్బంది రాజేందర్, సోమయ్య తదితరులు ఉన్నారు.

సర్కారు బడికే పిల్లలకు పంపాలి

దేవరుప్పుల, ఏప్రిల్ 10 : ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరుతూ సింగరాజుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అంబటి అంజయ్య నేతృత్వంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి గురువారం గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. 30 కుటుంబాలకు కలిసి పిల్లలను ప్రభుత్వ స్కూల్‌లో చేర్పిస్తే వారు చదువులో రాణించే బాధ్యతను తాము తీసుకుంటామని తల్లిదండ్రులకు భరోసా కల్పించారు. పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరించారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ నోముల పద్మ, ఉపాధ్యాయులు మాధవి, చైతన్య, సునీత పాల్గొన్నారు.

పెంచిన ధరలను తగ్గించాలి

పాలకుర్తి/బచ్చన్నపేట/చిల్పూరు, ఏప్రిల్ 10 : కేంద్రం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న డిమాండ్ చేశారు. గురువారం పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రో ధరలు పెరగడం వల్ల నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతాయన్నారు. కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వాలు సామాన్యులపై ధరల భారం మోపడమేమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మాచర్ల సారయ్య, మాసంపల్లి నాగయ్య, ఈదూనూరి మదార్, ముస్కు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్, కొడగాని మల్లేశ్, నక్క రవి, శ్రీలత, పర్శరాములు, కుమార్, ఎల్లయ్య, అబ్బాస్, మైబు, కరీం పాల్గొన్నారు. అలాగే, బచ్చన్నపేటలో సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్ అధ్వర్యంలో సిద్దిపేట రహదారిపై నిరసన తెలిపారు. నాయకులు మినలాపురం ఎల్లయ్య, రామగల అశోక్, గొలకొండ ఈదమ్మ, గుండ రవి, గంధమల్ల నరసింహ, గంగరబోయిన సమ్మయ్య, సిద్దయ్య, బాలయ్య, శీరిష, సునిత, కవిత, లక్ష్మి, నవీత, చంద్రయ్య పాల్గొన్నారు. అలాగే, చిల్పూరు మండలంలోని క్రిష్ణాజీగూడెంలో సీపీఎం మండల కార్యదర్శి సాదం రమేశ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సాదం శ్రీనివాస్, సాదం పరమేశ్, ముడిక భీమయ్య, సాదం రాజు, పోలు శ్రీనివాస్, భిక్షపతి పాల్గొన్నారు.

పాలకుర్తి : రాజీవ్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు



స్టేషన్ ఘన్‌పూర్ : తానేదార్‌పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతం చేయాలి

కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 10 : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం నియోజకవర్గంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నిర్మిస్తున్న మోడల్ హౌస్ పనులు, మండలంలోని తానేదార్ పల్లి గ్రామంలో బేస్మెంట్ పూర్తయిన ఇందిరమ్మ ఇల్లును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ హౌస్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామంలో ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని సూచించారు. ఇంటి బేస్మెంట్ చిత్రాలను తీసి యాప్‌లో నమోదు చేయాలని, తదుపరి నిర్మాణానికి రూ.లక్ష మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ పీడీ మాత్య నాయక్, ఎంపీడీవో విజయశ్రీ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీవో నర్సింగారావు, ఏపీఎం కడారి కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, ఈజీఎస్ ఏపీవో ప్రేమయ్య, నాయకులు బెలిదె వెంకన్న, మాచర్ల కుమారస్వామి, మాజీ ఉప సర్పంచ్ మంతెన ఇంద్రారెడ్డి, దుంపల పద్మారెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక ప్రగతికి కృషి చేయాలి

జనగామ చౌరస్తా : నిరుపేదలు, రైతుల ఆర్థిక ప్రగతికి సహకార సంఘాలు కృషి చేయాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సహకార సంఘాల కార్యకలాపాల పనితీరుపై అదనపు కలెక్టర్(రెవెన్యూ) రోహిత్ సింగ్‌తో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ వృత్తులు చేసే కుటుంబాలను ఆర్థిక బలోపేతం చేయడానికి గ్రామస్థాయిలో పీఏసీఎస్‌లు, రైతు సేవా, మత్స్య సహకార, కల్లుగీత కార్మిక సంఘాల ద్వారా విస్తృత సేవలు అందించాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల కోసం మరిన్ని సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రైతు ఉత్పత్తి కేంద్రాలను పీఏసీఎస్‌ల పరిధిలో ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సమావేశంలో జడ్పీ డిప్యూటీ సీఈవో సరిత, డీసీవో రాజేందర్‌రెడ్డి, వ్యవసాయ అధికారి రామారావు నాయక్, మత్స్యశాఖ అధికారి రాణాప్రతాప్, పశుసంవర్ధకఅధికారి రాధాకిషన్, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, విజయ డెయిరీ అధికారి సత్యనారాయణ, డీసీసీబీ అధికారి అశోక్ పాల్గొన్నారు.

నాగరాజుకు మెరుగైన వైద్యం అందించాలి

రఘునాథపల్లి